విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 9, నవంబరు 2025

భక్తకనకదాస ఆదర్శమూర్తి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో భక్త కనకదాస జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, బి.తిప్పేస్వామిలతో కలిసి భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తలారి రంగయ్య మాట్లాడుతూ సమాజంలో అసమానతలపై ఆయన కవిత్వం ద్వారా అందించిన సందేశాలు యుగయుగాల పాటు మనకు మార్గదర్శకమని పేర్కొన్నారు. కనకదాసు బోధనలు సమానత్వం, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తలారి రాజ్‌కుమార్, కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, బిక్కి హరి నాగలక్ష్మి, ఎంపీపీలు మారుతమ్మ, ఆంజనేయులు, భీమేష్, చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్లు ఐ.సుధీర్, గోళ్ళ సూరి, ఎంఎస్ హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, లీగల్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

కనకదాస ఆదర్శప్రాయుడు

విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రంలో శనివారం భక్త కనకదాస జయంతి వేడుకలను కురుబలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం కనకదాసు విగ్రహాన్ని పూలతో అలంకరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కురుబల ఆరాధ్య దైవం కనక దాస జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. సమాజంలో అసమానతలపై ఆయన కవిత్వం ద్వారా అందించిన సందేశాలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమన్నారు. కనకదాసు బోధనలు సమానత్వం, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో పంపు కొండప్ప, కొందూరు బీరన్న, చిరుతల నాగేంద్ర, దండు శ్రీనివాసులు, గువ్వల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల సంక్షేమానికి పెద్దపీట..

- భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తి చేస్తాం..
- కురుబల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తాం
- భక్త కనకదాస జయంతి సభలో మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించి బీసీలకు పెద్దపేట వేశారని, రాయలసీమలో అధిక శాతం ఉన్న కురుబలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా కళ్యాణదుర్గంలో శనివారం జరిగిన వేడుకల్లో పాల్గొన్న లోకేష్ కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేసేది టీడీపీనేనని, కురుబ పూజారులకు గౌరవ వేతనాలు అందజేస్తామని, కురుబల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని తెలిపారు. టీడీపీ వల్లే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.

ఆర్‌డీటీ లైసెన్సు పునరుద్ధరణను కేంద్రంతో మాట్లాడి సాధించామని, అనంతపురం జిల్లాకు తాము రుణపడి ఉన్నామని చెప్పారు. కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం తనకు గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మంత్రి సవిత, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీలు పార్థసారధి, బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్ర, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ఆదరణ 3 పథకం అమలు

కురుబల విజ్ఞాపనలకు సీఎం ఆమోదం.. మంత్రి సవిత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి బీసీలంతా అండగా నిలవాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గంలో భక్త కనకదాసు జయంతి సభలో మంత్రి సవిత మాట్లాడుతూ.... అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీల పక్షపాతిగా పనిచేస్తున్న మంత్రి లోకేష్ కు అభినందనలు. కురుబ కులం నీతి, నిజాయతీకి మారుపేరు. లోకేష్ పాదయాత్రలో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారు. రాయలసీమలో అధికంగా ఉన్న కురుబ కులస్తులను గుర్తించి కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించడం, విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉంది. బీసీలు తెలుగుదేశం పార్టీకి బ్యాక్ బోన్ వంటి వారు. గుడికట్ల పూజారులకు గౌరవవేతనం ఇవ్వడం హర్షణీయం. గొర్రెల ఇన్సూరెన్స్‌పై చంద్రబాబు, లోకేష్ చర్చిస్తున్నారు. త్వరలో ఇన్సూరెన్స్ ప్రకటించబోతున్నారు. ఆదరణ-1, ఆదరణ-2 తెచ్చింది చంద్రబాబు, ఆదరణ 3 తెచ్చేది కూడా చంద్రబాబు గారే. ఇటీవల కార్పోరేషన్ల బాధ్యులతో చర్చించాం. ఫెన్సింగ్, ఎల్ ఈడీ లైట్లు, గొర్రెల ఉన్ని కటింగ్ మిషన్లు అడిగితే ఇవ్వడానికి ముఖ్య మంత్రి ఆమోదించారు. చంద్రబాబు కురుబలకు పెద్దపీట వేశారు. నాకు బీసీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు అప్పగించారని అన్నారు.

ఏపీ సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్‌పి మౌలాలి

విశాలాంధ్ర-యాడికి : గుంతకల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నికలలో గుంతకల్ డివిజన్ యూనిట్ ఎన్నికల అధికారి పర్యవేక్షణలో యాడికి మండలం నిట్టూరు గ్రామ సర్వేయర్‌ను రెవెన్యూ డివిజనల్ సర్వే ఎంప్లాయిస్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్‌పి మౌలాలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా సంఘ సభ్యులు మౌలాలికి అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సమావేశంలో పలు మండలాల సర్వేయర్లు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-అనంతపురం టౌన్ : ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని జిల్లాకు విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రద్దుతో నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ప్రభుత్వం, కార్మిక శాఖ ద్వారా పొందాల్సిన ప్రయోజనాలకు దూరమయ్యారని మంత్రికి విన్నవించారు. గతంలో సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు పొందిన కార్మికులకు ప్రమాద బీమా, ఆర్థిక సాయం అందేవని మంత్రి నారా లోకేష్‌కు రామకృష్ణ వివరించారు. ఎన్నికల ముందు ప్రచారంలో భవన నిర్మాణ కార్మికులకు తమ ప్రభుత్వం వస్తే సంక్షేమ బోర్డును పునరుద్ధరించి.. పెండింగ్‌లోనున్న క్లైమ్‌లన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డుకు రూ.కోటి జమ చేయాలని కోరారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఏఐఎస్ఎఫ్ నేతలు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు, నియోజకవర్గ కోశాధికారి పవన్‌కుమార్ మాట్లాడుతూ పెండింగులో ఉన్న రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెం.77ను రద్దు చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పిపిపి విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించి మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని కోరారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ వైద్యశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించండి..

విశాలాంధ్ర-గుంతకల్లు: వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకించాలని వైసీపీ 14వ వార్డు కౌన్సిలర్ రంగమ్మ అన్నారు. శనివారం స్థానిక 14వ వార్డులో వైసీపీ కౌన్సిలర్ సాయిపోగు రంగమ్మ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్డులోని ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని పలకరిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని ఎందుకు చేపడుతున్నామో వివరిస్తూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలే రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద దిక్కు అని వివరిస్తూ వార్డులో ప్రజల చేత సంతకాల సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు ఇంచార్జ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సాయి పోగు వీరేష్ బాబు, జయరాం ఇంటలెక్చువల్ సెల్ టౌన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, కే.నారాయణస్వామి, వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, వెంకటేష్ , మోహన్ పాల్గొన్నారు.

అనంతలో ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయండి..

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని ధనార్జనే ధ్యేయంగా ముందుకు వెళుతుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. శనివారం ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యంతో పాటు పేద విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసే దిశగా అడుగులు జగన్ వేశారన్నారు.

రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి 7 కళాశాలలు పూర్తి చేశారు. తరగతులు కూడా ప్రారంభం అయ్యాయి. 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలు 30 శాతం నుంచి 70 శాతం వరకు పనులు పూర్తి చేశారని తెలిపారు. కేవలం ప్రస్తుత ప్రభుత్వం రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నా చంద్రబాబుకు పట్టడం లేదన్నారు. తన అనుచరులకు కళాశాలలను అప్పగించాలని చూస్తున్నారని ఈ నిర్ణయాన్ని వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రజా ఉద్యమం' కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసిందన్నారు. అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం అన్నారు. కూటమి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవడానికి ఈనెల 12వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేయాలని కోరారు. అంబేద్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్‌మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగించి ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తామన్నారు. అన్ని నియోజక వర్గాల్లో నిరసన ర్యాలీల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

విద్యుత్ శాఖ ఏఈగా సుదర్శన్ రెడ్డి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల నూతన విద్యుత్ శాఖ ఏఈగా సుదర్శన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు, ఈయన పుట్టూరు మండలం నుండి బదిలీపై శింగనమలకు వచ్చారు, గార్లదిన్నె ఏఈ విజయ్‌కుమార్ నూతన సుదర్శన్‌రెడ్డికి అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలను కొనసాగిస్తానన్నారు. ఆరు ఏడు నెలల నుండి శింగనమల విద్యుత్ శాఖ ఏఈ లేక రైతులు ప్రజలు వారి సమస్యలను అధికారులకు తెలుపుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మండల వ్యాప్తంగా రైతుల, ప్రజల, సమస్యలు అనేకం పేరుకు పోయాయని ఆ సమస్యలన్నీ తీరేమార్గం ఏర్పడింది.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికలు..

విశాలాంధ్ర-రాప్తాడు: మదనపల్లిలో ఈ నెల 23,24,25 తేదీలలో జరగనున్న రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు అనంతపురం జిల్లా రాప్తాడు మండలం గొల్లపల్లి వద్ద ఉన్న మాంటిస్సోరి ఎలీట్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు సోనాక్షి, పూజిత హితేష్ ఎంపికయ్యారు. ఇటీవల అండర్ -14 కేటగిరి జిల్లా స్థాయిలో బాస్కెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సోనాక్షి, పూజిత, హితేష్ లను శనివారం పాఠశాల ఎం.డి కృష్ణ భరత్, కరస్పాడెంట్ కృష్ణ సమీర, ప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంలో వారిని మెరికల్లా తీర్చిదిద్దిన కోచ్ ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

హోరాహోరీగా ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలు

విశాలాంధ్ర-కణేకల్లు: పూలచెర్ల గ్రామంలో శనివారం గజగౌరీ ఉత్సవాల్లో భాగంగా రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచినవి 5058 అడుగులు దూరం లాగి మొదటి బహుమతి రూ.20 వేలు,జొన్నగిరి అద్దంకి మస్తాన్ యాదవ్ ఎద్దులు. నగేష్ రెడ్డి, విజయకుమార్ చేతుల మీదుగా అందుకున్నారు, 4925 అడుగులు దూరం లాగి రెండవ బహుమతి రూ.15 వేలు గురుస్వామి గోవిందవాడ ఎద్దులు. పూలచెర్ల గ్రామ ప్రజల చేతుల మీదుగా అందుకున్నారు. 3,4, 4500 అడుగులు సమాన దూరం లాగి మాదవరాజు నాయుడు పులికొండ మరియు లింగదల్ ఎర్రిస్వామి ఎద్దులు సమాన బహుమతి రూ.7,500లు వెంకటరెడ్డి, బషీర్ చేతుల మీదుగా అందుకున్నారు. 4459 అడుగులు దూరం లాగి ఐదవ బహుమతి రూ.3,000 పెద్ద కౌకుంట్ల గాలి శీనప్ప ఎద్దులు. భీష్మ యువత చేతుల మీదుగా అందుకున్నారు, ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహించిన కనేకల్ పోలీస్ వారిని కమిటీ సభ్యులు సత్కరించారు.

గుత్తి కోట ద్వారా ప్రాచీన చరిత్ర, అద్భుత కట్టడాలు ఆస్వాదించాం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలోని కెయస్‌కె ట్యూషన్ కేంద్రాల అధినేత సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు గుత్తి కోటను సందర్శించారు.అనంతరం కె యస్ కె ట్యూషన్ కేంద్రాల నుండి గుత్తి కోట వరకు ర్యాలీగా వెళ్లగా విద్యా సంస్థల అధినేత సునీల్ కుమార్‌ను విద్యార్థులను గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి, కమిటీ సభ్యులు ట్యూషన్ విద్యార్థినీ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా చేయాలని పట్టణంలోని గాంధీ చౌక్ నుండి కోట వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా చేస్తే ఎంతోమంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో గుత్తికొండలో ఎన్నో సినిమా షూటింగులు జరిగాయన్నారు. గుత్తి కోటను అశోకుడు నుంచి ఆంగ్లేయుల వరకు ఎంత మంది రాజులు పరిపాలించాలని, విద్యార్థులను కోట మొక్క చరిత్ర గురించి వివరించారు. కోటలో ఎన్నో అద్భుతమైన కట్టడాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు చిన్నప్పటినుంచి ఇలాంటి కోట చరిత్ర గురించి పురాతన కట్టడాలను సందర్శకులకు ప్రాచీన కట్టడాలపై ఓ అవగాహన వస్తుందన్నారు. అనంతరం కోట సంరక్షణ సమితి సభ్యులు కెయస్కె విద్యాసంస్థల అధినేత సునీల్ కుమార్ ను శాలవతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఫిరంగి నమూనాను బహూకరించారు. గుత్తి కోటను సందర్శించడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు నీళ్ల ప్యాకెట్లు బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెయస్కె విద్యాసంస్థల అధినేత సునీల్ కుమార్, గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి, ఉపాధ్యక్షులు సుధాకర్ నాయుడు, గౌరవ సలహాదారుడు బాబా సాహెబ్, సహాయ కార్యదర్శి శివకుమార్ చౌదరి,సోషల్ మీడియా కన్వీనర్ శివ, యువజన సమితి కన్వీనర్ హెచ్ఎం జిలాన్, పురావస్తు శాఖ సిబ్బంది ఆంజనేయులు కెయస్‌కె ట్యుటోరియల్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్లపైకి గోవులను వదొలద్దు..

విశాలాంధ్ర-కణేకల్లు : ఆవులను రోడ్లపై ఇష్టానుసారం వదిలేయడం మానుకోవాలని (గోవుల) యజమానులకు కనేకల్ వీహెచ్‌పీ వారు తెలియజేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఆవులను సకల దేవతలకు నిలయంగా హిందువులు పూజిస్తారని అయితే కనేకల్ ముఖ్య రహదారుల్లో, రోడ్లకు అడ్డంగా చిరు వ్యాపారుల దుకాణాలపైకి ఆహారం కోసం దూసుకెళున్నాయని, ఆహార పదార్థాల కోసం వాహనాలను కొద్దివరకు ధ్వంసం చేయడం, ఆవుల పోట్లాటలో తోపులాటలో చిన్నపిల్లలు వృద్ధులు గాయపడిన సంఘటనలు ఉన్నాయన్నారు. తిండికోసం రోడ్లలో చెత్త చెదారం కవర్లు ప్లాస్టిక్ పేపర్లవంటివి కూడా తింటూ గోవులు అనారోగ్యం పాలవుతున్నాయని పేర్కొన్నారు. కావున గోవుల యజమానులు తమ గోవులను తమ ఇంటి వద్దనే కట్టేసుకోవాలని, గోవులను సంరక్షించుటకు స్థోమత లేకపోతే విశ్వహిందూ పరిషత్ వారికి తెలియజేస్తే గోశాలలకు తరలించి సంరక్షిస్తారని తెలియజేశారు,

ఘనంగా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల క్లాస్‌లో శ్రీ ఋష్య శృంగ మహాముని శ్రీ రంగరాయల జ్ఞాపకార్థం 19 శనివారాలు అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించామని శ్రీరుష్య శృంగమహాముని,శ్రీ రంగరాయల సేవా సమితి సభ్యులు రామ్ చరణ్ యాదవ్ పేర్కొన్నారు. నంద్యాల సబ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్, రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, పెద్ద వెంకటప్ప,షెక్షావలి, ఆది, మధు, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

శ్రీ కడ్లే గౌరమ్మ పూల రథోత్సవం

విశాలాంధ్ర - విడపనకల్లు: మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కడ్లే గౌరమ్మ పూల రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. ఉత్సవ విశేషాలు వివిధ రకాల పూలతో తీర్చిదిద్దిన పల్లకిలో శ్రీ గౌరీదేవి ప్రతిమను ప్రతిష్ఠించి ఊరేగించారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. హారతులు, ప్రత్యేక పూజలు, మేళతాళాల నడుమ ఊరేగింపుతో తెల్లవారు జామున నిమజ్జనం కార్యక్రమంలో కర్ణాటక సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. స్వచ్ఛంగా ప్రంగణాన్ని అలంకరించారు. రథోత్సవం సందర్భంగా భక్తులకు ప్రత్యేక పూజా సామాగ్రి, ప్రసాదం అందించారు. పోలీసులు, స్థానిక అధికారుల భద్రతా ఏర్పాట్ల నడుమ కడ్లే గౌరమ్మ పూల రథోత్సవ జాతరను ముగించారు.

గుంతల రోడ్డు గ్రావెల్ పనులు

విశాలాంధ్ర-విడపనకల్లు : పాల్తూరు పంచాయతీలో గాజుల మల్లాపురం గ్రామంలో దర్గా హొన్నూరు స్వామి ఊరుస సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ టిడిపి జిల్లా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు సర్పంచ్ బ్యూలారాణి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణ ఆధ్వర్యంలో పాల్తూరు నుండి దర్గా హున్నూరుకి గాజుల మల్లాపురం మీదుగా పోవాలంటే రోడ్డు చాలా గుంతలు గుంతలు ఉండేది అందుకనే గుంతలకు గ్రావెల్ వేపించినందుకు పయ్యావుల సోదరులకు గాజుల మల్లాపురం నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పన్న, గాజుల కిష్టప్ప, జయరాం రెడ్డి, సీతారాములు, మోహన్, గిరీష్, పోలికి శ్రీనివాసులు, జి.వన్నూరు స్వామి, వడ్డే గాదిలింగ, బోయ శ్రీనివాసులు, జి.వాసప్ప, పాల్తూర్ రాజశేఖర్ పాల్గొనడం జరుగుతుంది.

అంజన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన శ్రీ నేమకల్లు ఆంజనేయస్వామి దేవాలయంలో మూడవ శనివారం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి మూల విరాటును పట్టువస్త్రాలతో, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమారస్వామి ఆధ్వర్యంలో పురోహితులు వేకువజాము నుంచే స్వామివారికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష వెండి తమలపాకు అలంకరణ, అర్చనలు, అభిషేకాలు చేశారు. కర్ణాటక, ఆంధ్రా ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తుల రాకతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎస్ టి శ్రీనాథ్, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

శానిటరీ మేస్త్రి దాసు మృతి..

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో శానిటరీ మేస్త్రిగా విధులు నిర్వహిస్తున్న దాసు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున ఇంట్లోనే మృతి చెందాడు దీంతో సమాచారం అందుకున్న ఎంపీడీవో వి.రాజు దాసు ఇంటికి వెళ్లి మృత దేహంపై పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అంత్యక్రియల కోసం తక్షణ సాయం కింద రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడికి భార్య కూతురు, కుమారుడు ఉన్నారు.

సంఘ సంస్కర్త కనకదాసు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: బళ్లారి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో, బళ్లారి జిల్లా నగర జిల్లా కాంగ్రెస్ సమితి అధ్యక్షులు అల్లం ప్రశాంత్ గొప్ప,ప్రసిద్ధ కీర్తనకర్త శ్రీ కనక దాస 538వ జయంతిని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఘనంగా జరుపుకున్నారు కనక దాస్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కనక దాస్ తన కీర్తనల ద్వారా కుల భేదాలను తొలగించి, సామాన్య ప్రజలను ఏకం చేయడం ద్వారా సామాజిక సంస్కరణ దేశాభివృద్ధికి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కల్లుకంభ పంపాపతి, లిడ్కర్ అధ్యక్షుడు శ్రీ ముంద్రిగి నాగరాజ్, కెపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ హుమాయున్ ఖాన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ భోయాపతి విష్ణువర్ధన్, జిల్లా నగర ప్రమోషన్ కమిటీ చైర్మన్ శ్రీ జి.ఎస్. ఈరన్న గౌడ, డిసిసి కార్యదర్శి శ్రీనివాసలు, డిసిసి కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు శ్రీ వెంకటలక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

రేపు టిప్పు సుల్తాన్ 275 జయంతి

విశాలాంధ్ర-గుంతకల్లు: టిప్పులు సుల్తాన్ జయంతిని విజయవంతం చేయాలని టిప్పు సుల్తాన్ ఇత హదుల్ మూసి మీన్ కమిటీ రాష్ట్ర నాయకులు ఎమ్ డి ఆర్ ఖలీల్ అన్నారు. శనివారం స్థానికటిప్పు సుల్తాన్ ఇత్తహదుల్ ముస్లిమీన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10న సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు పట్టణంలో పాత బస్టాండ్ చింతమాను దగ్గర టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా ఆయన స్మరించు కుంటూ ఫాతిహా కానీ నిర్వహించి స్వీట్లు పంచడం అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ప్రాణాలను కాపాడాలని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు బైక్ ర్యాలీ పోర్టర్ లైన్ హజరత్ గులాంషా ఖాద్రీ దర్గా నుండి డి ఎం ఎం గేట్, మెయిన్ రోడ్డు గుండా పొట్టి శ్రీ రాములు సర్కిల్, హజరత్ మస్తాన్ వలి దర్గా వరకు నిర్వహిస్తామన్నారు. ఐక్యవాద భావాలు కలిగిన వ్యక్తులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున టిప్పు సుల్తాన్ ఇత్తహాద్దుల్ కమిటీ పట్టణ గౌరవాధ్యక్షులు సద్దాం హుస్సేన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా స్ఫూర్తి ముఖ్యం



విశాలాంధ్ర - అనంతపురం రూరల్: అనునిత్యం రెవెన్యూ ఉద్యోగులు తమ శాఖ ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో తగిన ఒత్తిళ్లకు గురవుతుంటారని, అలాంటివారికి ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెర్రర్ తెలిపారు. శనివారం రెండవ రోజు ఆర్డిటి స్టేడియంలో జరిగిన వివిధ క్రీడలను డిఆర్ఓ మలోల, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు కార్యదర్శి వెంకట రాజేష్, జిల్లా అధ్యక్షులు దివాకర్ తదితరులతో కలిసి పర్యవేక్షించారు. పలు క్రీడలకు టాస్ వేసి ప్రారంభించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం లాంటి కరువు జిల్లాలో కలెక్టర్ .ఆనంద్ సహకారాలతో ప్రభుత్వ యంత్రాంగం క్రీడలను సాంస్కృతిక కార్యక్రమాలను ఆర్డిటి మైదానంలో జరుపు కోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి క్రీడాకారుడు జాతీయస్థాయి పోటీలను లక్ష్యంగా నిర్దేశించుకొని ఆడాలని రెవెన్యూ ఉద్యోగులకు సూచించారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. టేబుల్ టెన్నిస్లో అనంతపురం జిల్లాలో విన్నర్‌గా నిలబెట్టిన ఎఫ్ఎస్ఓ రామకృష్ణారెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, ఆనంద్, రామ్మోహన్ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, కార్యదర్శి సోమశేఖర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, సత్యజిల్లా అధ్యక్షులు మధు నాయక్, కార్యదర్శి మైనో ద్దీన్, మీడియా ఇన్చార్జి మునివేలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 9, నవంబరు 2025

భక్త కనకదాసు జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకం:- కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : భక్త కనకదాసు జీవితం ఆయన బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లో భక్త కనకదాసు జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన సంక్షేమ తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఇతర అధికారులు కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తన కీర్తనలతో సమాజాన్ని జాగృతం చేసి ఉత్తమ సమాజ నిర్మాణం కోసం కనకదాసు పాటు పడ్డారన్నారు. జెసి మాట్లాడుతూ సంగీతం సాహిత్యంలోని ఆధ్యాత్మికత మనసును మేలుకొలుపుతుం దన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వీవీఎస్ శర్మ, ఆనంద్ కుమార్, మహేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర, ఆర్టీవో కరుణ సాగర్ రెడ్డి, ఎస్టి సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, వివిధ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుని మెప్పించిన భక్త కనకదాసు

విశాలాంధ్ర-పెనుకొండ: కుల వివక్షతతో భక్తకనకదాసుని ఉడిపిలోని శ్రీకృష్ణ ఆలయంలోకి రానీకపోవడంతో తన భక్తితో గానం చేసి ఉడిపిలోని శ్రీకృష్ణుని సైతం తన వైపు తిప్పుకున్న మహనీయుడు భక్త కనకదాసు అని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. శనివారం భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా కనకదాస విగ్రహానికి బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ తన బృందంతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్త కనకదాస గొప్ప సంఘసంస్కర్త, వాగ్గేయకారుడు, త్యాగధనుడు అన్నారు. తన గానంతో సమాజంలోని కుల వివక్షతను, మూఢనమ్మకాలను తొలగించారన్నారు. ఆయన భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడు వెనక వైపు గోడను చీల్చుకుని భక్త కనకదాసు కు దర్శనం ఇచ్చారని చరిత్ర చెబుతోందని తెలిపారు. ఆయన మార్గంలో పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశులు,బాబు ప్రసాద్, రవికుమార్, రామాంజనేయులు, ఆంధ్రూస్, లక్ష్మనాయక్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కనకదాసు సామాజిక తత్వవేత్త

విశాలాంధ్ర-బుక్కపట్నం: కురబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు జయంతి వేడుకలను మండల కేంద్రంలో కురవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కనకదాసు చిత్రపటాన్ని, గురవయ్యల విన్యాసాలతో గ్రామంలో ఊరేగించారు. కురవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

హిందూపూరులో..

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ కనకదాసు జయంతి సందర్భంగా, శ్రీ కనకదాసు విగ్రహానికి శనివారం పూలమాలలు వేసిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, బాలాజీ, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, టీడీపీ కౌన్సిలర్లు, డైమండ్ బాబా, కురుబ సంఘం నాయకులు, టీడీపీ నాయకులు.

కురబలకు ఇచ్చిన హామీ నెరవేర్చాం

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్ర పండుగగా కురుబ కుల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు 538 వ జయంతి సందర్భంగా పెనుకొండ పట్టణంలో కురుబ కులస్తులు కూటమి నాయకులతో కలసి ర్యాలీగా వెళ్లి కనకదాసు విగ్రహానికి నివాళులు అర్పించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖల మంత్రి సవిత. రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి నిర్వహణకు శాశ్వత జీవో విడుదల సందర్భంగా కురబల హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కురుబ కులస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని, ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయండి

కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పి ఎస్.సతీష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల కోసం పుట్టపర్తికి రానున్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు పర్యటనకు కట్టుదిట్టంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పి ఎస్.సతీష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ అంకిత సూరణ మహావీర్, వివిధ శాఖల అధికారులతో కలిసి పుట్టపర్తిలో ప్రధాన మంత్రి పర్యటించే ప్రదేశాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సమీక్షించారు. ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇతర ప్రముఖులు పాల్గొననున్న నేపథ్యంలో, శ్రీ సత్యసాయి విమానాశ్రయం, లాంజ్‌లు, హిల్ వ్యూ స్టేడియం, సాయి కుల్వంత్ హాలు మొదలైన ప్రదేశాల్లో చేయాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

ఎస్.టి. చౌదరి లేఅవుట్‌లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ స్థలం పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. విమానాశ్రయం నుంచి ఆశ్రమం వరకు ప్రధానమంత్రి పర్యటన మార్గం, భగవాన్ శ్రీ సత్య సాయి మహా సమాధి దర్శనం, స్టేడియంలో జరిగే కార్యక్రమాలు వంటి అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. వీఐపీలు, వాహనాల పార్కింగ్, ట్రస్ట్‌కు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు, ప్రజా నియంత్రణ తదితర అంశాలపై చర్చించారు. సమన్వయంతో ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.

వందేమాతరం గీతం-దేశభక్తి, ప్రకృతి రక్షణపై 5కె రన్



విశాలాంధ్ర- అమడగూరు : భారత జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమడగూరు మండలంలో ఘనంగా 5కే రన్ నిర్వహించారు. దేశభక్తి, ప్రకృతి రక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో స్థానిక యువకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తెల్లవారుజాముననే విద్యార్థులు,యువత, పాల్గొని దేశభక్తి నినాదాలతో రన్ ప్రారంభించారు. వందేమాతరం జైహింద్ ప్రకృతిని కాపాడుదాం దేశాన్ని ప్రేమిద్దాం వంటి నినాదాలతో రన్ ఉత్సాహభరితంగా సాగింది. ముఖ్య అతిథులుగా శరత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర భావన, దేశభక్తి జ్వాలను రగిలించిన గీతం వందేమాతరమేనని, బంకిమ్ చంద్ర చటర్జీ ఈ గీతాన్ని రచించి దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారు.యువతలో దేశభక్తిని నాటటంతో పాటు పర్యావరణ సంరక్షణకు ప్రతిజ్ఞ చేయాలన్నారు.తల్లి భూమి, మన జాతీయ గీతం, మన ప్రకృతి ఇవన్నీ కాపాడటం మన బాధ్యతని 5కే రన్ ద్వారా తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ ఓబులేష్, లాయర్ ప్రభాకర్ రెడ్డి, హరీష్ కుమార్, భార్గవ్, సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని. సచివాలయాల రాష్ట్ర అధ్యక్షులు అర్లయ్య, జిల్లా ఏపీ జేఏసీ ప్రధాన కార్యదర్శి పద్మనాభరావు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు చౌడప్ప తెలిపారు. కొత్త చెరువులోనే మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించా లని సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యవస్థ ప్రారంభం అయినప్పటి నుండి ఉద్యోగులు నిబంధనతో ప్రభుత్వ సేవలలో కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు అర్హత కలిగిన ఉద్యోగులకు మోసనల్ ఇంక్రిమెంట్ స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ మంజూరు తమ విధులను నిర్వహించడంలో జాబు చాట్ ఉపయోగించకపోవడంతో పని ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని కేటగిరి ఉద్యోగులకు ప్రమోషన్లు. బదిలీలలో సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగికి ప్రభుత్వమే ఫోన్ సిమ్ కార్డును అందజేయాలన్నారు. ఉద్యోగులకు పండగ రోజుల్లో సెలవులు ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం తీర్చాలని కోరారు. 12వ వేతన సంఘం ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర వృత్తి మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డీఏలు అందించాలని, 11వ వేతనం బకాయిలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ విశ్వనాథ్ నాగరాజ్ నాయక్, భార్గవ్ చౌదరి రవికుమార్ సలీం విష్ణువర్ధన్ రెడ్డి రామకృష్ణ గోవర్ధన్ లక్ష్మీనారాయణ శ్రీధర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: రూరల్ పరిధిలో గల నాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పిసీ ఎంఆర్ పాఠశాల విద్యార్థి బి. కార్తీక్ విజయవాడ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 17 రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో(రెజ్లింగ్) బంగారు పతకం సాధించి, జాతీయస్థాయిలో ఉత్తర ప్రదేశ్ లో జరిగే రెజ్లింగ్ పోటీలకు టి. దిలీప్ రజత పథకం, బి. యశ్వంత్ కాంస్య పతకం సాధించి ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించిన అరుణ్‌కుమార్ రెడ్డి ప్రతిభను కొనియాడారు. రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో రాణించి, బంగారుపతకం సాధించి నేషనల్ స్థాయికి ఎంపిక కావడం మా పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు అభినందించారు.

ఘనంగా హాకీ శతాబ్ది ఉత్సవాలు..

విశాలాంధ్ర-ధర్మవరం: భారతదేశంలో హాకీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ సౌజన్యంలో, హాకీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో ధర్మవరంలో ఘనంగా హాకీ పోటీలు జరిగాయి. ఈరోజు జరిగిన టోర్నమెంట్ లో 4 జట్లు పాల్గొన్నాయి. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హాకీ సీనియర్ క్రీడా కారులు జిక్రియ, కోనేటి ఆచార్యులు,ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం లను ఘనంగా సన్మానించారు. షిరిడి సాయిబాబా సేవా సమితి వారు క్రీడాకారులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ సూర్య ప్రకాష్, హాకీ సత్య సాయి జిల్లా జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, చందు,డైరెక్టర్ మారుతి, కిరణ్, సత్య సాయి జిల్లా హాకీ కోచ్ హుస్సేన్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు ధర్మవరంలో నీటి సరఫరా బంద్

విశాలాంధ్ర-ధర్మవరం: 9వ తేదీ ఆదివారం పట్టణములో నీటి సరఫరా ఉండదని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. పట్టణమునకు తాగునీటిని పార్లపల్లి నుండి పెద్ద మోటర్ల సహాయంతో ధర్మవరం తిక్క స్వామి గుడి వద్ద ఉన్న ఫిల్టర్ రేషన్ ప్లాంటుకు పంపింగ్ చేయడం జరుగుతుందని, విరిటరేషన్ ప్లాంటు నందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ శాఖకు కావడం వల్ల పూర్తిగా కాలిపోయిందని, కొత్తది ఏర్పాటు చేసి పట్టణంలో తాగునీటిని తిరిగి సరఫరా చేస్తామని వారు తెలిపారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని తెలిపారు.

కులవివక్షపై పోరాడిన ఘనుడు కనకదాసు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో కనకదాసు జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు మాజీమంత్రి మాలగుండ్ల శంకర నారాయణ ,ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య హాజరయ్యారు. పట్టణంలోని ఎల్సికేపురంలో గల యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపము నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ, సాయిబాబా గుడి మీదుగా కళాజ్యోతి సర్కిల్ కి చేరుకున్నారు. అక్కడ కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాణసంచాకాల్చి సంబరాలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో గురవయ్యలు కోలాటాలు చేస్తూ నృత్యాలు చేసిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మాజీ మంత్రి శంకర్ నారాయణ, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ కళ్యాణమండపం అధ్యక్షులు మాలకొండ మల్లికార్జున మాట్లాడుతూ కుల వివక్ష అన్యాయానికి నిండిన కాలంలో మానవత్వం అనే పవిత్ర మంత్రాన్ని సమాజానికి అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో కురుప కళ్యాణమండపం కార్యదర్శి బలరాం, నాయకులు గవ్వల నారాయణస్వామి, పూజారి నరసింహులు, గవ్వల బాబు, కోటి వెంకటేష్, పోతుకుంట రమేష్, అద్ర మహేష్, గొట్లూరు శివయ్య, నాగేంద్ర, పాల్గొన్నారు.

గృహిణి ఆత్మహత్య..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్ కు చెందిన యశోద (36 సంవత్సరాలు) కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయాన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని వన్ టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మృతురాలు బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ తన భర్త యుగంధరకు చేదోడుగా ఉండేదని తెలిపారు. అనుకోకుండా కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు తీవ్రం కావడం విధి లేని పరిస్థితిలో, అధికమైన ఆవేశంలో ఉరి వేసుకోవడం జరిగిందని తెలిపారు. మృతురాలకు కుమారుడు, కూతురు ఉన్నారు. వన్ టౌన్ పోలీసులు మృతికి గల కారణాలను సేకరించి కేసు నమోదు చేసుకున్నారు.

సమానత్వపు సూర్యుడు కనకదాసు..

విశాలాంధ్ర-ధర్మవరం: సమానత్వపు సూర్యుడు కనకదాసు అని, వారు బీసీ కు గర్వకారణమని బహుజన సమాజ్ పార్టీ నాయకుడు సాకే వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కనక జయంతి వేడుకలను వారు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అనంతరం కళాజాతిలోని కనకదాసు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనకదాసు కేవలం భక్తకవి కాదు అని సమాజానికి వెలుగునిచ్చిన జ్ఞాన జ్యోతి అని తెలిపారు. వారి జీవితం బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల ఆత్మగౌరవానికి సమా, సమాన హక్కుల స్థాపనకు మార్గదర్శకులు అన్నారు. కుల వివక్ష అన్యాయం నిండిన కాలములో మానవత్వం అనే పవిత్ర మంత్రాన్ని సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. కేవలం భక్తి కవిత్వమే కాకుండా ప్రజల్లో చైతన్యం నింపిన తాత్విక గ్రంథాలు ఎన్నో కలవని చెప్పారు. కావున యువతి యువకులతో పాటు అందరూ కనకదాసును స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ రాంప్రసాద్, బీసీ సంఘాల ప్రతినిధులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగార్జున, యువజన సంఘాలు తేజ, ఎస్సీ జన సంఘం రాష్ట్ర కర్ణాటక ఇంచార్జ్ సాకే కుల్లాయప్ప, రాష్ట్ర కార్యదర్శి నిడిగల్లు, బీఎస్పీ నాయకులు రాగవంపల్లి సాకే హరి, సాకే విజయ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం వేగవంతం..

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు పంచాయితీ పరిధిలోని తుమ్మలకుంట గ్రామంలో శనివారం సిసి రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లను టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు ఏర్పాటు ముమ్మరం చేశారు, ఈ రహదారి తుమ్మలకుంట గ్రామం నుండి జాతీయ రహదారి వరకు సీసీ రోడ్డు వేశారు. దీంతో తుమ్మలకుంట గ్రామస్తులంతా ఎమ్మెల్యే బాలయ్యకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి వృత్తి విద్యా పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ఓబుళదేవర చెరువు : కొత్తచెరువు లో జరిగిన వృత్తి విద్యా పోటీల్లో ఓడిసి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్‌లో జిల్లాస్థాయిలో మొదటి స్థానానికి ఎన్నికైయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు అర్హత సాధించినట్లు ఫుడ్ ప్రాసెసింగ్ ఉపాధ్యాయురాలు జి.గంగాభవాని తెలిపారు. ఆ విద్యార్థులకు పాఠశాల ఎస్ఓ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆంజనేయ స్వామికి వెండి హారాన్ని అందజేసిన జెడ్పీటీసీ ఉమేష్..

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని హుల్లేకెర దేవరపల్లి గ్రామంలో నెలసీన ఆంజనేయ స్వామికి జడ్పిటి ఉమేష్ వెండి హారాన్ని బహుకరించారు. హుల్లేకేరా దేవాలయం లో ఆంజనేయస్వామికి తనవంతు గా దేవాలయ అభివృద్ధి పరచడంలో భాగంగా స్వామి కి వెండి తో తయారు చేయించిన హారాన్ని శనివారం జడ్పీటీసీ ఉమేష్ దంపతులు అర్చకులకు అందించారు.దీంతో గ్రామ ప్రజలు ఉమేష్ కు ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరసింహప్ప,తదితరులు పాల్గొన్నారు.

హాయ్ అనండి-హాయిగా సేవలు పొందండి!

విశాలాంధ్ర-తాడిమర్రి: మండల కేంద్రంలో శనివారం డిజిటల్ అసిస్టెంట్ వసీం రాజా ఆధ్వర్యంలో "హాయ్ అనండి - హాయిగా సేవలు పొందండి" పేరుతో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వసీం ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వాట్సాప్ వనమిత్ర సేవల గురించి అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు ఎలా పొందవచ్చో వివరించారు. వసీం మాట్లాడుతూ, "వాట్సాప్ వనమిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆయుధం. ప్రభుత్వం అందిస్తున్న అధికారిక వాట్సాప్ నంబర్ 9552300009 ను 'మై వనమిత్ర పేరుతో సేవ్ చేసుకోవాలి. ఆ నంబర్‌కి అనే సందేశం పంపితే, వివిధ ప్రభుత్వ సేవలు మీ చేతుల్లోకి వస్తాయి" అని తెలిపారు. చాట్‌బాట్ ద్వారా వాయిస్ కమాండ్ లేదా టెక్స్ట్ రూపంలో మీ వివరాలు ఇవ్వవచ్చని, అవసరమైనప్పుడు చాట్‌బాట్ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ లేదా సర్వీస్ రిక్వెస్ట్ ఐడి వంటి వివరాలను అడుగుతుందని చెప్పారు. మీరు అందించిన వివరాలు సరిగా ఉన్నప్పుడు సిస్టంలో రియల్‌టైమ్ అప్డేట్ లేదా కన్ఫర్మేషన్ వస్తుందని వివరించారు. చెల్లింపులు అవసరమైతే భద్రతతో కూడిన పేమెంట్ లింక్ పంపబడుతుందని, లావాదేవీలకు సంబంధించిన రసీదులు లేదా డిజిటల్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇక భద్రత అంశంలో వసీం ప్రజలకు సూచిస్తూ, సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు తమ భద్రత కోసం "శక్తి యాప్" వినియోగించాలన్నారు. "శక్తి యాప్ ఆపద వేళ మీ ఆత్మీయ నేస్తం " అని చెప్పారు. సైబర్ మోసం లేదా అనుమానం తలెత్తినపుడు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. డిజిటల్ సర్వీసులపై సులభంగా ప్రజల గడప దాకా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రమాద బాధితునికి చేయూతనందించండి...

విశాలాంధ్ర-రొద్దం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులుగా చదివి ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంది వారందరూ కలిసి హెల్పింగ్ హాండ్స్ పేరిట కష్టాల్లో ఉన్న తోటి మిత్రులకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులకు ఆర్థిక సాయం అందించడం విధితమే గ్రామానికి చెందిన కృష్ణమూర్తి ట్యూషన్ మాస్టర్ స్వర్గీయ కృష్ణమూర్తి రెండవ కుమారుడు శ్రీనివాసరావు రోడ్డు ప్రమాదంలో త్రివంగ గాయపడి రెండు కాళ్లు పోగొట్టుకున్నాడు వారి కుటుంబ పరిస్థితి చాలా దైర్యంగా మారడంతో చికిత్సల కోసం భార్య పస్తులు కూడా అమ్మేసింది ఇది గమనించిన హెల్పింగ్ హాండ్స్ ఫ్రెండ్స్ బాధితునికి 11,500 రూపాయలను ఆర్థిక సాయం అందించారు శ్రీనివాసరావు కుటుంబానికి మనకు తెలిసినవారు వారి పరిస్థితి గమనించి ఆర్థికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు అశ్వత్ నారాయణ రంగనాథ్ రాజు హరీష్ రావు పనింద్ర రాజశేఖర్ ఆనంద్ రాజు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీల్లో బిందుప్రియ ప్రతిభ

విశాలాంధ్ర-కొత్తచెరువు: సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ద బెనిఫిట్ ఆఫ్ మాన్ కైండ్ ఈ టాపిక్ పై జరిగిన రాష్ట్రస్థాయి స్కిట్ పోటీలలో కొత్తచెరువు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన బిందుప్రియ, ప్రతిభ కనబరిచి బహుమతి సాధించిందని .పాఠశాల హెచ్ఎం నూర్జహాన్ తెలిపారు. గతంలో ఇక్కడ జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. ఈ విద్యార్థినీలకు గైడ్ టీచరుగా వ్యవహరించిన ఫిజికల్ సైన్స్ టీచర్ లీలావతిని మరియు ఉపాధ్యాయులని అభినందించామన్నారు.

నూతన ఎస్సై వీరేష్‌కు సన్మానం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై వీరేష్ ను శనివారం మండల టీడీపీ నాయకులు పూల మాల వేసి శాలువాతొ ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ దాసరెడ్డి,టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు గొట్టుగురికి హేమంత్ కుమార్,కాకి వైస్‌సర్పంచ్ రాజు,నాయకుల నరసింహమూర్తి డీలర్ మంజునాథ్, గంగాధర్ కృష్ణప్ప,నటరాజ్ శనివారప్ప ఈశ్వరప్ప,కుమార్ పాల్గొన్నారు...

రైతుల సమస్యలు లోకేష్ దృష్టికి..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ-పుట్టపర్తి జాతీయ రహదారి (ఎన్‌హెచ్-342) నిర్మాణంలో భూములు కోల్పోయిన తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు కళ్యాణ్ దుర్గంకి విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి వినతి పత్రం సమర్పించారు. సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం తగిన పరిహారం చెల్లించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సోమల ప్రకాష్ నాయుడు, బాసినేని రమేష్ బాబు రైతుల తరపున లోకేష్ కలసి వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో వేలూరు సూర్యనారాయణ, నల్లని వెంకట నారాయణ చౌదరి, నిజామాబాద్ పాల్గొన్నారు.

వైసీపీ నుండి టీడీపీలో చేరిక ..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని తాళ్లకెర పంచాయతీలో గల గొల్లపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చిత్తనగిరియప్ప, చిత్తయ్య, రంగస్వామి, మురళీధర్, చిత్రలింగప్ప, కరియన్న, కరియప్ప,ఈరన్న, చంద్రశేఖర్, కుమార్‌లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ల సమక్షంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంప్ కార్యాలయంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, మండలపల్లి రైతు సాకార సంఘం అధ్యక్షుడు మద్దనకుట్టప్ప,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మడకశిర మున్సిపల్ నరసింహారాజు,కొంకల్లు రామాంజనేయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

9న ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల దర్గా ఆవరణములో ఈనెల తొమ్మిదవ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సాంస్కృతిక మండలి అధ్యక్షులు ప్రసన్నకుమార్, కార్యదర్శి సోలి గాళ్ళ వెంకటేశులు, కోశాధికారి అంబటి సతీష్ కుమార్ తెలిపారు. పట్టణంలోని సాంస్కృతిక మండలిలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ శిబిరం సాంస్కృతిక మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. గండికోట ఆస్పటల్ వారి సహకారంతో డాక్టర్లు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ దివ్య దుర్గ, డాక్టర్ విక్రాంత్, డాక్టర్ ఉదయ్ కిరణ్‌లచే వివిధ రకముల రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. పట్టణం పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు గట్టు నాగరత్న, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి రాజేశ్వరి, క్యాంపు చైర్మన్ రమేష్ బాబు పాల్గొన్నారు.

ఉత్సాహానికి వేదిక ఫ్రెషర్స్ పార్టీ

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి సంవత్సరం కొత్త విద్యార్థులు అపార ప్రతిభతో వస్తారని, వీరిని తమ మేధాశక్తితో తమ కళాశాల అధ్యాపకులు మరింత ప్రతిభావంతులుగా మలుస్తున్నారని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మన్ గండికోట చిన్నపరెడ్డి తెలిపారు. కళాశాల సీనియర్ విద్యార్థులు, మొదటి సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమం "పరిచయ్ - 2025"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చదువుతో పాటు అన్నిరంగాలలో రాణించినపుడే పోటీ ప్రపంచంలో మనగలమని పేర్కొన్నారు. డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభంలో సవాళ్లుగా అనిపించినా క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్య మనల్ని అగ్రగాములుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ జూనియర్ సీనియర్ అనే తేడా లేకుండా కలసిమెలసి ఉండాలని ఆకాంక్షించారు. చైర్మన్ కళాశాలలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులకు మెమెంటోలను అందజేసి అభినందించారు. తదుపరి విద్యార్థినులు జానపద, సినిమా పాటలతో కుడి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రమేష్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com కర్నూలు, ఆదివారం 09, నవంబరు 2025

ఇసుకాసురులకు అడ్డుకట్ట వేయలేరా..?

నిరంతరం కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా
చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని తరిమెల గ్రామ సమీపంలోని పెన్నా నది కొత్త బ్రిడ్జి సమీపంలో రాత్రి సుమారు 10:30 నుండి ఉదయం ఆరు గంటల వరకు ఇసుకను అక్రమ ంగా తరలిస్తున్నారని, సమీపంలోని రైతన్నల బోరు బావుల్లో నీరు అడుగంటి పోతోందని, సమీపంలోని రైతులు ఆక్రందనను వెలిబుచ్చుతు న్నారు. మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోతు న్నాయి. ఒకపక్క పెన్నా నదీ పరివాహక ప్రాంతాల్లో, వంకలు, వాగులు, తదితర ప్రాంతా ల్లో ఇసుక దోపిడీ యాదేచ్ఛంగా కొనసాగుతు న్నదని, చర్యలు తీసుకోవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, సమీపం లో ఉన్న బోరు బావుల్లో నీరు అడుగంటి పోతోందని రైతులు లబోదిబోమంటున్నారు. రైతులను ఆదుకోవాల్సిన అధికారులు, మిన్న కుండిపోయి రైతులను నట్టేట ముంచుతున్నారని, బురదలో అన్నం పండించే మేము ఏమైపోయినా పర్వాలేదని, అక్రమంగా ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకొని జేబులు నింపుకు నేది మాత్రమే కావాలని, అధికారులు నాయ కులు,రైతుల గురించి ఆలోచన చేయలేదని, రైతులు వాపోతున్నారు, అధికారులు మామూళ్ల మత్తులో తులతూవుతున్నారని, అనునిత్యం ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగు తున్నా కూడా అధికారులు మిన్న కుండి పోవడం వెనుక ఆంతర్యం ఏమిటో నని రైతులు తీసుకోలేదో..? ప్రజలు గమనిస్తున్నారని, ఒకపక్క ఇసుక, మట్టి, మాఫియాను నియంత్రిస్తున్నామంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. తప్ప ఆచరణలో సాధ్యం కాలేదని, ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బోరు బావులు ఎండి పోకుండా అక్రమ ఇసుక దారులపై మండిపడుతున్నారు, చీలేపల్లి, పోతురాజు కాలవ, పి.జలాలపురం, కొరివిపల్లి, ఉల్లి కల్లు, రాచేపల్లి, నిదనవాడ, తరిమెల, కళ్ళు మడి, తదితర ప్రాంతాల నుండి అనునిత్యము వంకలో తదితర ప్రాంతాల నుండి అనునిత్యము హిటాచీలతో ఇసుకను టిప్పర్లకు లోడ్ చేస్తున్నా వారిపై చర్యలు ఎందుకు కఠిన చర్యలు గైకొని రైతులను కాపాడాలని, పెన్నానది, వంకలు, వాగుల్లో హిటాచీలను, పెట్టి, ట్రాక్టర్లకు, టిప్పర్లకు, నింపుకొని, అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుకను నిలువరించాలని ప్రజలు, రైతులు, కోరుతున్నారు.

భక్త కనకదాసు జయంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు: భక్త కనకదాసు 535 వా జయంతిని జయప్రదం చేయండి అని కురవ సంఘం గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు సోమశేఖర్, మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక బీరప్ప గుడి ఆవరణంలో కురువ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కురువ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సోమశేఖర్ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కనకదాసు జయంతిని ప్రభుత్వం జరపడం చాలా సంతోషంగా ఉందని అందులో భాగంగా అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో టీడీపీ ఐటీ శాఖ మంత్రులు లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందనీ అన్నారు. కురువ సంఘం తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అనంతపురం జిల్లాలో కురువలో నాలుగు లక్షల మంది ఉన్నారు కానీ రాజకీయంగా కురువలను ఎమ్మెల్యేగా ఎంపీలుగా అవకాశం ఇవ్వలేదని గురువులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. తిరుమల దేవస్థానంలో కురువ లకు ట్రస్ట్ బోర్డు తరపున ఒకరిని నియమించాలని అన్నారు. బీరప్ప గుడిలో పూజారులకు 7000 రూపాయలు దీప ధూప నైవేద్యాలకు 3000 లోకేష్ ప్రకటించడం చాలా సంతోషంగా ఉందినీ అలాగే తిరుమల కొండపై హంపి పీఠాలు ఎలా ఉన్నాయో కనకపీఠం కూడా 15 ఎకరాల్లో కనకదాసు విగ్రహం ఏర్పాటు చేసుకోవడానికి భూమిని కేటాయించాలని అలాగే నియోజకవర్గంలో కూడా కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న గుంతకల్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న కురువులు కుటుంబాలు వచ్చి కనకదాసు జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూజారి బసప్ప, పాలు మల్లికార్జున, జడ్పిటిసి కదిరప్ప, ఎక్స్ కౌన్సిలర్ శివన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా ప్రతాప్‌లు పాల్గొన్నారు.

ఎస్పీ ఆదేశాల మేరకు జాతరలో ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర - విడపనకల్లు : విడపనకల్లు శ్రీ కల్లే గౌరమ్మ రథోత్సవం సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు కోసం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు రథోత్సవం ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్న పోలీసు సిబ్బంది ఆంధ్ర,కర్నాటక సరిహద్దు ప్రాంతం కావడంతో విడపనకల్లు కల్లే గౌరమ్మ రథోత్సవానికి భారీగా తరలి వచ్చిన ప్రజలు అధికంగా గుమిగూడటంతో దొంగతనాలు లేకుండా పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకున్న ఎస్సై ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసులు గత మూడు రోజుల నుండి జాతర సందర్భంగా పాల్గొని విజయవంతం చేశారు.

భక్తిశ్రద్ధలతో దీపారాధనోత్సవాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రముఖ దర్గాహొన్నూరు సర్మాస్ హుసేనీ స్వామి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా శనివారం భక్తిశ్రద్ధలతో మొదటి దీపారాధనోత్సవాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామిని దర్శించుకుని పూలమాలలు సమర్పించి, చక్కెర చదివింపులు చేశారు. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు హాజరై చక్కెర చదివింపులతో వారి మొక్కలు తీర్చుకున్నారు.ఆదివారంరెండో దీపారాధన జరుగుతుందన్నారు. సోమవారం దేవుడి సవారీ ఉంటుందని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం వద్దు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండల పరిధిలోని సోల్లాపురం గ్రామమునందు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాని నిర్వహించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు జగనన్న ప్రవేశపెట్టిన కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసం ప్రయత్నాన్ని ఆపేందుకు ప్రజలు కితీసుకెళ్లి కోటి సంతకాలు తీసుకొని గవర్నర్‌కి పంపించడం జరుగుతాయి అని తెలిపారు వైసీపీ నాయకులు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అందరు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన మధుమతి రెడ్డి

విశాలాంధ్ర -హిందూపురం : మాజి మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని తిరుపతిలో, శనివారం రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి కలిశారు. హిందూపురం రాజకీయాల గురించి వివరించారు. మధుమతి రెడ్డి తో పాటు నాగభూషణ్ రెడ్డి ఉన్నారు.

ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని పి.ఎస్.పాళ్యం గ్రామంలో భక్త కనకదాసు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుబ సామాజిక వర్గానికి చెందిన కుల బాంధవులు మాట్లాడుతూ కనక దాస జయంతికి అపారమైన సాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది.కనక దాసు జయంతి సందర్భంగా, రాష్ట్రంలో ముఖ్యంగా కురుబ సమాజం అలాగే హరిదాస ఉద్యమ భక్తులకు,భక్తి పాటలు, పండిత సదస్సులు ఆయన జీవితం బోధనలకు అంకితమైన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు అలాగే గ్రామంలోని మహిళలతో కుంభ కలశాలు తో ఊరేగింపుగా పురవీధుల గుండా వెళ్లి కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.పాళ్యం గ్రామంలో కురువ సామాజిక వర్గానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఏరియా లెవెల్ ఆర్ట్ ఫెస్టివల్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ ఆర్‌డీటి ఫీల్డ్ కార్యాలయంలో శనివారం ఏరియా లెవెల్ ఆర్ట్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆర్‌డీటి పరిధిలోని పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగోలి, హ్యాండ్‌రైటింగ్, పిక్చర్ పెయింటింగ్, మట్టితో నమూనా తయారీ, న్యాచురల్ కొలేజ్, ఓరిగామి (పేపర్ కటింగ్) వంటి ఆరు విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఎల్ కృష్ణ, కౌన్సిలర్ పర్వీన్, సి.ఓలు కీర్తి, శ్రీరాములు, రమణప్ప, సిబిటిలు నారాయణ స్వామి, సునీత, వెంకటేష్ నాయక్, రమేష్ నాయక్, దీప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై పిల్లలను ఉత్సాహపరిచారు.

మా భూములు ఇప్పించండి మహా ప్రభో..!

విశాలాంధ్ర-ధర్మవరం: మా ఆస్తి మా భూములు మాకు ఇప్పించాలని కోరుతూ పట్టణంలోని సత్యసాయి నగర్‌కు చెందిన కీర్తిశేషులు జింక రామకృష్ణ భార్య జింక సరోజమ్మ, కుమారుడు జింక పవన్ కుమార్ తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జింక సరోజమ్మ, కుమారుడు జింక పవన్ కుమార్ మాట్లాడుతూ మా నాన్న జింక రామకృష్ణ మృతి చెంది 28 సంవత్సరాలు అవుతుందని, అప్పటినుండి ఇప్పటివరకు మాకు రావలసిన ఆస్తి భూములు రాకుండా అత్త జింక లక్ష్మమ్మ, బావ జింక రామాంజనేయులు, బావమరుదులు జింక చంద్రశేఖర్, జింక శ్రీనివాసులు అనేక ఇబ్బందులు పెట్టి, మమ్ములను మానసిక వేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. 2021 నుండి రూరల్ పోలీస్ స్టేషన్లో కాళ్లు అరిగేలా తిరిగామని, కానీ మాకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. పోలీస్ స్టేషన్లో సిఐలు, ఎస్ఐలు మారిన మాకు మాత్రం న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధలు భరించలేక తాము మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో తరదాచికుంటున్నామని తెలిపారు. మాకు రావలసిన ఆస్తి, పొలము అడిగితే మీకు ఇష్టం వచ్చిన వాళ్లకు చెప్పుకోండి అంటూ నానా దుర్భాషలాడుతూ మమ్ములను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. తీవ్ర పదజాలంతో మమ్ములను దూషించడం ఎంతవరకు న్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా ఆస్తి, మా భూమి అడగడంలో మా తప్పు ఏమీలేదని, వంశపరంగా మాకు రావలసిన వాటిని ఇమ్మని అడిగినా కూడా మాకు ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. మంత్రి సత్య కుమార్ కూడా తమ విన్నవించుకుంటున్నామని, మా బాధను అర్థం చేసుకొని సరి అయిన న్యాయం చేకూర్చాలని వారు వేడుకుంటున్నారు. అమ్మకు కూడా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో తాను పలుచోట్ల అప్పులు కూడా చేయడం జరిగిందని, చివరకు అప్పులు తీర్చలేక, అప్పుల బాధ అధికం కావడంతో ఏమి చేయాలో తోచక సతమతమవుతున్నామని తెలిపారు. ఇక మాకు చావే శరణ్యమని అనిపిస్తోందని వారు బాధను వ్యక్తం చేశారు. మా అత్త బావ బావ మరదలు ద్వారా మాకు రావలసిన ఆస్తిని ,పొలాన్ని సంబంధిత అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు తమ బాధను వ్యక్తం చేసిన వీడియోను కూడా సోషల్ మీడియాలో తెలిపారు. మాకు న్యాయం జరిగేంత వరకు మా పోరాటాన్ని ఆపమని వారు కన్నీటి పర్యంతమయ్యారు.

టీడీపీ కార్యకర్త మృతికి ఘన నివాళులు

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని పుప్పాల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త మునెప్ప మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో శానిటరీ మేస్త్రీగా విధులు నిర్వహిస్తున్న దాసు అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎంపీపీ రంగయ్య టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో త్రినాథ్ రెడ్డి, జయరాం నాయక్, రమేష్, సుబ్బారాయుడు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆవుకు నూతన పద్ధతుల్లో సిజేరియన్

విశాలాంధ్ర- శింగనమల: మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన లక్ష్మీ రెడ్డి పాడి రైతు ఆవు గత రెండు రోజులుగా ఈనలేక ఇబ్బంది పడుతోంది.స్థానిక పశు వైద్య సిబ్బంది, పశువైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పరీక్షించి ఇంజక్షన్లు ఇచ్చి ప్రయత్నించారు.అయినా ఈనక పోవడంతో వెంటనే శింగనమల పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం కి రిఫరల్ చేశారు.డాక్టర్ పద్మనాభం పరీక్షించి గర్భం మెలి తిరిగి ఉండడం వలన ఈన లేకపోతుందని రైతుకు తెలియజేసి, ఇప్పటికే రెండు రోజులు ఆలస్యమైందని లోపల పిండం కుల్లడం మొదలు అయిందని, వెంటనే శస్త్ర చికిత్స నిర్వహించి చనిపోయిన దూడను బయటికి తీయాల్సి ఉంటుందని లేకపోతే తల్లి ఆవు మరణించేటువంటి అవకాశం ఉందని పాడి రైతుకు తెలిపారు. రైతు అంగీకరించడంతో వెంటనే సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించి అప్పటికే చనిపోయిన దూడను బయటకు తీశారు.లోపల దూడ చనిపోయి రెండు రోజులు కావడంతో దూడను బయటికి తీసేటప్పుడు విపరీతమైన దుర్గంధం అలముకోవడంతో అందరూ ముక్కులు మూసుకోవలసిన పరిస్థితి వచ్చింది. తర్వాత ఆవుకు ఫ్లూయిడ్స్, యాంటీబయోటిక్స్, అనాలజీ సిక్స్, యాంటీ హిస్టమెన్స్ ఇచ్చి పంపడం జరిగిందని డాక్టర్ పద్మనాభం తెలిపారు. ఈ కార్యక్రమంలో శస్త్ర చికిత్స నిర్వహణలో అంబులెన్స్ డాక్టర్ సునీత, ట్రైనీ డాక్టర్స్, పారా వెట్ ఆకాశ్ తదితరులుపాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెనుకొండ: శెట్టిపల్లి మేజర్ పంచాయతీ గ్రామంలో నిర్మిస్తున నూతన రామాలయ నిర్మాణానికి భక్తితో తమ వంతు సహాయంగా రూ.5వేలు గ్రామ పెద్దలకు అందచేసి దాతృత్వానీ చాటుకున్న పెనుకొండ నియోజక వర్గం యూత్ ప్రెసిడెంట్ సల్లా సూర్యప్రకాశ్ రెడ్డి ఆయనతోపాటుగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రొళ్ల: తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న జన్మదిన వేడుకలను మండల తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు శనివారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణంలో అయనకు పూల మాల వేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి,సింగల్ విండో ప్రెసిడెంట్ దాసిరెడ్డి కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,ఆంధ్రప్రదేశ్ ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ రొళ్లకొండ రామకృష్ణ టి.ఎన్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాడగేరి మూర్తి,తెదేపా తెలుగు యువత అధ్యక్షుడు హేమంత్ కుమార్,తెదేపా బీసీ సెల్ మండలాధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,వైస్ సర్పంచ్ ఎల్లేపల్లి రాజు,మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ యోగానంద్ నియోజకవర్గ తెలుగు యూత్ ఉపాధ్యక్షుడు తూబినకుంట నాగేంద్ర,డీలర్ సన్నమారప్ప,కుమార్ తదితర నాయుకులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు పార్థివ దేహానికి నివాళి

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు పంచాయితీ పరిధిలోని తుమ్మలకుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు రామకృష్ణారెడ్డి శనివారం స్వర్గస్తులైనారు, దీంతో విషయం తెలుసుకున్న వైసిపి కుటుంబ సభ్యులైన గుడ్డంపల్లి వేణు రెడ్డి, మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, కోడూరు ఎంపీటీసీ మంజు తుమ్మలగుంట గ్రామానికి చేరుకొని రామకృష్ణారెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మానవులకు సేవ చేయుట దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: మానవులకు సేవ చేయుట దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 350మందికి రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లును ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నామా ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహాయ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకు ఎంతో సంతోషాన్ని, తృప్తిని ఇస్తోందని తెలిపారు. దాతల సహకారంతో ఆకలిగున్నవారికి, వైద్యం పొందుతున్న వారికి ఈ రూపేనా పుట్టపర్తి బాబా ఆశీస్సులతో అందించడం జరుగుతోందని తెలిపారు. నేటి ఈ సేవ దాతగా కీర్తిశేషులు దాసరి తులసమ్మ భర్త వెంకటస్వామి వారి దాతృత్వంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం దాతకు వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు చేస్తున్న సేవలు మరువు రానివని, రోగులకు వరంగా మారాయని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతలు కూడా ముందుకు వచ్చి మానవతా విలువలను పెంపదింప చేయాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి తరుపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 వాలంటీర్లు 5వ రోజు కొండం పల్లి గ్రామంలో గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల, సైబర్ క్రైమ్ గురించి డోర్ టు డోర్ అవగాహన కల్పించారు, గ్రామంలోని వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకం, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం పథకం, ఆడబిడ్డనిధి, ఈ పథకాల గురించి ఎన్ఎస్ఎస్ పి ఓ. డి శివన్న అవగాహన కల్పించారు, అలాగే సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ ఎవరు ఫోన్ చేసి అడిగిన మెసేజ్ కానీ పాస్వర్డ్ అడిగినకానీ ఇటువంటి సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని తెలిపారు. అధ్యాపకులు ఉమా శంకర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో అమ్మాయిలు వారి ఫోటోలను అప్లోడ్ చేయకూడదని ఈ ఫోటోల ద్వారా ఫోటోలు మార్ఫిడి చేసి ఇబ్బంది కలగచేస్తారని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, అధ్యాపకులు రవికుమార్ ఉమా శంకర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై సుమన్‌ని సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - అగళి : స్థానిక పోలీస్ స్టేషన్‌లో గత రెండు రోజుల క్రితం ఎస్సైగా సుమన్ పదవి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా శనివారం మండల టీడీపీ నాయకులు జెడ్పిటిసి ఉమేష్ సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి,కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ డైరెక్టర్ శిల్పా కంచు యాదవ్,జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్, తదితరులు ఎస్ఐకి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్ శివప్ప మాజీ సర్పంచ్ రవికుమార్,లింగన్న, మాజీ ఎంపీపీ నరసింహప్ప ఇరిగేపల్లి మంజునాథ్, ఇరిగేపల్లి మాజీ ఎంపిటిసి, బిసి సెల్ నాయకులు రాజగోపాల్, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం జరిగేనా..?

విశాలాంధ్ర-చిలమత్తూరు: టిడిపి ఆవిర్భావం నుండి కొర్లకుంట ఎస్సీ కాలనీ వాసులు పార్టీ అభివృద్ధి కోసం మా వంతు కృషి చేస్తున్నను దళితులమైన మాకు న్యాయం జరిగేనా అంటూ స్మశాన వాటిక దారి కోసం రెండవ రోజు పాదయాత్ర బూదిల నుంచి గంటల మారెమ్మ గుడి వరకు కొనసాగించారు. వారి దుస్థితిని చూసిన కొంతమంది మనసుతో మానవత్వం ఉన్న మనుషులు వారి యొక్క మానవత్వాన్ని చాటుతున్నారు. కానీ సంబంధిత అధికారులు కొర్లకుంట వాసులను మనుషులుగా కూడా గుర్తించే ప్రయత్నం చేయకుండా రెండవ రోజు పాదయాత్రను చూసి అర్థం చేసుకోకుండా నవ్వుకుంటున్నారని ఒక సమాచారం. ముఖ్యంగా ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో దళితులకు చాలా అన్యాయం జరుగుతున్నదని ఈ పాదయాత్ర ద్వారా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.

ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నవంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా జరిగే మెడికల్ కాలేజీల ప్రవేటీకరుణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతాష్ఠితకంగా చేపట్టిన వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమంపోస్టర్ ను ఆవిష్కరించిన శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు,ఉషశ్రీ చరణ్, రాష్ట్ర వాల్మీకి విభాగం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, పెనుకొండ నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.